ఆప్యాయంగా పలుకరిస్తూ.. సెల్ఫీలు దిగుతూ

- ఉత్సాహంగా సాగిన ఎమ్మెల్సీ కవిత పర్యటన
- ఇటిక్యాల సాయిబాబా ఆలయంలో పూజలు
- పాల్గొన్న జగిత్యాల, కోరుట్ల ఎమ్మెల్యేలు, జడ్పీ చైర్‌పర్సన్, పార్టీ జిల్లా అధ్యక్షుడు
- ఇటిక్యాల సాయిబాబా ఆలయంలో పూజలు చేసిన ఎమ్మెల్సీ

రాయికల్ : అశోక గజపతిరాజుతో కవిత, ఎమ్మెల్యేలు, జడ్పీ చైర్‌పర్సన్

రాయికల్, జనవరి 25: ఇటిక్యాల గ్రామంలో గురువారం ఎమ్మెల్సీ కవిత పర్యటన కార్యకర్తలు, నాయకుల్లో జోష్ నింపింది. ఎమ్మెల్సీ కవిత మహిళలు, కార్యకర్తలు, ప్రజలను కలుస్తూ ఆప్యాయంగా పలుకరించారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్సీతో సెల్ఫీలు దిగారు. అనంతరం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల, జడ్పీ చైర్‌పర్సన్ వసంత, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్ రావు, కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతి రాజుతో కలిసి ఎమ్మెల్సీ కవిత ఇటిక్యాల సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు, జడ్పీ చైర్ పర్సన్, జిల్లా అధ్యక్షుడిని మాజీ కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతి రాజు, ఆలయ నిర్వాహకులు సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ హన్మాండ్లు, ఎంపీపీ సంధ్యారాణి, జడ్పీటీసీ జాదవ్ అశ్విని, వైస్ చైర్మన్ రమాదేవి, వైస్ ఎంపీపీ మహేశ్వర్ రావు, సర్పంచ్ లావణ్య వేణు తదితరులు ఉన్నారు.

చిరువ్యాపారుల దగ్గర గాజులు కొంటున్న కవిత

బొట్టు బిళ్లలు కొన్న కవిత

ఇటిక్యాల గ్రామంలోని సాయిబాబా ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించడానికి వచ్చిన ఎమ్మెల్సీ కవిత ఆలయం ముందు వివిధ రకాల వస్తువులు అమ్ముతున్న రాజమ్మ అనే చిరు వ్యాపారి వద్దకు వెళ్లి ఆమె యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె వద్ద కవిత బొట్టు బిళ్లలు కొన్నారు. చిరు వ్యాపారుస్తులైన తన వద్ద ఎమ్మెల్సీ కవిత బొట్టు బిళ్లలు కొనడంతో రాజమ్మ సంతోషంగా మురిసిపోయింది.

కొండగట్టులో గిరి ప్రదక్షిణ

మల్యాల, జనవరి 25: కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి సన్నిధానంలోని ఆలయ పరిసరాల్లో గల కొండచుట్టూ చిలుకూరులోని వేంకటేశ్వరస్వామి ఆలయ పూజారి ఆత్మరాం సురేశ్ మహరాజ్ నేతృత్వంలో పౌర్ణమిని పురస్కరించుకొని గిరి ప్రదక్షిణ కార్యక్రమాన్ని గురువారం చేపట్టారు. ఈ సందర్భంగా కొండగట్టు దిగువన గల ఆంజనేయస్వామి విగ్రహం నుంచి ప్రారంభమైన గిరి ప్రదక్షిణ కార్యక్రమం దొంగలమర్రి, నాచుపల్లి క్రాస్ రోడ్, డబ్బుతిమ్మాయ్యపల్లి, రాంసాగర్, మద్దుట్ల, రామన్నపేట, నూకపల్లి, మల్యాల ఎక్స్‌రోడ్ మీదుగా సుమారు 25 కిలోమీటర్ల మేర పాదయాత్ర కొనసాగి కొండగట్టుకు చేరుకుంది. హనుమాన్ భక్తులు పాల్గొన్నారు.

అత్యంత విలువైనది ఓటు హక్కు

జగిత్యాల కలెక్టరేట్, జనవరి 25: ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, సరైన విధంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా అడిషనల్ ఎస్పీ ప్రభాకర్‌రావు అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో పోలీసు అధికారులు, డీపీవో సిబ్బందితో ఓటు హక్కుపై ప్రతిజ్ఞ నిర్వహించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు భీమ్‌రావు (ఏఆర్), జనార్దన్‌రెడ్డి, డీపీవో ఏవో అమర్నాథ్‌రెడ్డి, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్ఐలు జానీమియా, రామకృష్ణ, వేణు, ఆర్ఎస్ఐలు, డీపీ వో సిబ్బంది ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

వృక్షశాస్త్ర విభాగంలో డాక్టరేట్

కోరుట్ల, జనవరి 25: పట్టణానికి చెందిన చింతకింది ఉదయ్ వృక్ష శాస్త్ర విభాగంలో చేసిన పరిశోధనకు ఉస్మానియా యూనివర్సి టీ నుంచి గురువారం డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. మల్లాపూర్ మండలంలోని మొగిలిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బయాలజీ ఉపాధ్యాయుడిగా పని చేస్తు న్న ఉదయ్ ప్రొఫెసర్ లక్ష్మీభవాని పర్యవేక్షణలో వృక్షశాస్త్ర విభాగంలో 'డిస్ట్రిబ్యూషన్ అండ్ అనాలసిస్ ఆఫ్ ఫైటో కెమికల్ పారా మీటర్స్ ఆఫ్ లారంతస్ లాంగీ ఫ్లోరస్ డిజార్డర్ ఫ్రమ్ డిఫరెంట్ హోస్ట్స్ ఇన్ హైదరాబాద్' అనే అంశంపై పరిశోధనకు యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పొందా రు. డాక్టరేట్ సాధించిన ఉదయ్‌కి ఉపాధ్యాయులు, సంఘం నాయకులు, మిత్రులు అభినందనలు తెలిపారు.

పుష్య పౌర్ణమి వేడుకలు

కోరుట్ల, జనవరి 25: పట్టణంలోని శ్రీసాయిరామ దేవాలయంలో గురువారం పుష్య మాస పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అర్చకులు ఆలయంలో సాయినాథుడికి ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు జరిపించారు. భక్తులకు ఆలయ అధికారులు అన్నదానం చేశారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Chinthala Sampath, S/o Mysaiah, 31 years, Occ: Business, R/o. H.No. 3-36/3, Rajarampally, H/o. Endapally, Dist: Jagtial, The property is situated at sivar ENDAPALLY village, Revenue mandal Velgatoor, G.P Rajarampally, within the Juristiction of Registration Sub-District Jagtial & Registration Dist Karimnagar. more fully described in the Annexed sketch map inred color Survey No: 300 (plot No. 42) Sq.Yards: 242:00 లో కల ఈ హద్దులు.
EAST: Canal Road
WEST: 18'-0" wide Road
North: plot of vendor (part of plot no. 42)
South: plot of Jaina Rajamani & Durgam Swetha (plot no. 41)
కల దానిని యజమాని అయి ఉండి సంపూర్ణ స్వాధీనములో ఉండి నాల్గయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ బ్రాంచ్ పెద్దపల్లి వారి వద్ద తనఖా పెట్టుచున్నారు. కావున ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపణలు కానీ ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన (7) రోజుల లోపల ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.
ఇట్లు: Sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్,
ఇ.నెం.3-7-852/1.
వావిలాలపల్లి,కరీంనగర్ సెల్: 9849331558

మల్యాలలో నివాళులర్పిస్తున్న చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

మాజీ ఎమ్మెల్యే సుంకె పరామర్శ

మల్యాల, జనవరి 23: మార్కెట్ కమిటీ డైరెక్టర్ సంఘ మల్లయ్య అనారోగ్యంతో ఇటీవల మృతిచెందగా చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ మల్యాలకు చేరుకొని మల్లయ్య కుటుంబాన్ని పరామర్శించారు. మల్లయ్య చిత్రపటానికి నివాళులర్పించడంతో పాటు వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ కొరండ్ల నరేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ ఆసం శివకుమార్, సహకార సంఘాల చైర్మన్లు రాంలింగారెడ్డి, అయిల్నేని సాగర్‌రావు, మల్యాల సర్పంచ్ మిట్టపల్లి సుదర్శన్, మండల కో ఆప్షన్ సభ్యుడు అజహరొద్దీన్, నాయకులు కాటిపల్లి శ్రీనివాస్‌రెడ్డి, జంగిలి హన్మంతు, మల్యాల గణేశ్, సల్మాన్ తదితరులున్నారు.

ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న కలెక్టర్

జగిత్యాల, జనవరి 25: జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాతీయ ఓటరు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అధ్యక్షతన గురువారం సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఓటరు దినోత్సవం ప్రాముఖ్యత, గత శాసనసభ ఎన్నికలు విజయవంతంగా నిర్వహించిన అధికార యంత్రాంగాన్ని కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్లు అభినందించారు. ఈ సందర్భంగా యాస్మిన్ బాషా మాట్లాడుతూ, ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు ఎంతో ప్రాధాన్యత సంతరించుకుందని వివరించారు. అలాగే, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో సైతం జిల్లా అధికార యంత్రాంగం, రాజకీయ పార్టీలు, మీడియా, యువత, స్వచ్ఛంద సంస్థలు సహకరించి ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు కృషి చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం సీనియర్ సిటిజన్ ఓటర్లను, జిల్లా ఎన్నికల ఐకాన్లను, స్వీప్ కమిటీని, అధికారులను ప్రశంసిస్తూ, మెమోంటోలు అందజేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బీఎస్ లత, దివాకర, ఆర్డీవో నర్సింహమూర్తి, జిల్లా స్వీప్ నోడల్ అధికారి కే లక్ష్మీనారాయణ, జిల్లా అధికారులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రాజన్న ఆలయంలో శివ దీక్షలు ప్రారంభం

పెగడపల్లి : రాజన్న ఆలయంలో శివ దీక్షలు స్వీకరించిన భక్తులు

పెగడపల్లి, జనవరి 25: మండల కేంద్రంలోని స్వయంభూ శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయంలో మహా శివరాత్రి పండుగను పురస్కరించుకొని శివదీక్షలు ప్రారంభమయ్యాయి. మండలానికి చెందిన పలువురు భక్తులకు ఆలయ పూజారులు శ్రీనివాస్‌శర్మ, వినయ్‌శర్మ శివ మాలలు వేశారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉపాధ్యాయుడు భక్తులకు మాల దీక్ష పుస్తకాలను అందజేశారు.

మల్లాపూర్, జనవరి 24: మండల కేంద్రంలోని శ్రీ కనక సోమేశ్వరస్వామి ఆలయంలో ఆలయ ప్రధానార్చకుడు బల్యాపల్లి ప్రభాకర్‌శర్మ ఆధ్వర్యంలో సుమారు 50 మంది భక్తులు గురువారం సోమేశ్వర స్వామి మండల శివదీక్షలను తీసుకున్నారు. ఏటా మహాశివరాత్రి సందర్భంగా వందలాది భక్తులు సోమేశ్వరస్వామి మండల, అర్ధమండల శివ దీక్షలను తీసుకోవడం అనావాయితీ. ఇక్కడ శివ స్వాములు, భక్తులు, పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పాటల పోటీల్లో జగిత్యాలకు మొదటి బహుమతి

గవర్నర్ చేతుల మీదుగా బహుమతి తీసుకుంటున్న విద్యార్థులు

జగిత్యాల/కొడిమ్యాల, జనవరి 25: 14వ జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా జిల్లా ఓట రు అవగాహన బృంద అధికారులకు రాష్ట్ర స్థాయి పాటలు, నాటిక పోటీల్లో మొదటి బహుమతి లభించిందని జిల్లా నోడల్ అధికారి దేవేందర్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర గవర్నర్ తమిళిసై చేతుల మీదుగా బోగె అశోక్ (కళాకారుడు), మెప్మా ఏవో శ్రీనివాస్ గౌడ్, కొడిమ్యాల కస్తూర్బా విద్యార్థినులు, జిల్లా నోడల్ అధికారి దేవేందర్ రెడ్డి ప్రశంసాపత్రాలు అందుకున్నారు. కాలేజీ అంబాసిడర్లుగా నితిన్, మహోదయ్, మాధవి, కస్తూర్బా బాలికల పాఠశాల ఉపాధ్యాయురాలు, విద్యార్థినులు పాల్గొన్నారు.

తెలంగాణలో మారిన పల్లెల రూపురేఖలు

- జగిత్యాల అర్బన్ మండలంలో మరిన్ని గ్రామాల విలీనానికి కృషి చేస్తా
- ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్
- జగిత్యాల అర్బన్ మండల పరిషత్ భవనం ప్రారంభం

జగిత్యాల అర్బన్ మండల పరిషత్ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల రూరల్, జనవరి 25: తెలంగాణ రాష్ట్రంలో పల్లెల రూపురేఖలు మారిపోయాయని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. గురువారం ఎస్ఆర్ ఈజీఎస్ నిధులు రూ.కోటితో నిర్మించిన జగిత్యాల అర్బన్ మండల పరిషత్ నూతన భవనాన్ని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పల్లె ప్రగతి కార్యక్రమంతో స్వచ్ఛ సర్వేక్షణ్‌లో మొదటి 20 స్థానాల్లో 19 తెలంగాణ గ్రామాలకే అవార్డులు దక్కాయని గుర్తుచేశారు. జగిత్యాల నియోజకవర్గంలో బీర్‌పూర్, జగిత్యాల అర్బన్ మండలం ఏర్పాటు ద్వారా పరిపాలన సౌల భ్యం కలిగిందన్నారు. అర్బన్ మండలంలో మరికొన్ని గ్రామాలను కలిపే విధంగా పంచాయతీరాజ్ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి పునర్వ్యవస్థీకరించే విధంగా కృషి చేస్తానన్నారు. జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత మాట్లాడు తూ, అర్బన్ మండలంలో గ్రామాల సంఖ్య తక్కువగా ఉందని, మరికొన్ని గ్రామాల విలీనానికి తమవంతు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ములాసపు లక్ష్మి, జడ్పీటీసీ మహేశ్, ఎంపీడీవోలు శైలజా రాణి, రాజేశ్వరి, ప్యాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి, సర్పంచులు గంగాధర్, స్వప్న–రాజేశ్వర్ రెడ్డి, జయ–రాజలింగం, లక్ష్మణ్‌రావు, ప్రభాకర్, ఎంపీటీసీలు దమ్మ మల్లారెడ్డి, రాజశేఖర్ రెడ్డి, కో ఆప్షన్ మెంబర్ కుత్బొద్దీన్, పార్టీ అధ్యక్షుడు సురేందర్‌రావు, నాయకులు నక్కల రవీందర్ రెడ్డి, రౌతు గంగాధర్, డీఈ మిలింద్, ఏఈ రాజమల్లయ్య, ఎంఈ వో గాయత్రి, ఎంపీవోలు సలీం, రవిబాబు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

జగిత్యాల రూరల్, జనవరి 25: కండ్లపల్లి గ్రామానికి చెందిన చందా జగన్ రావు తండ్రి జలపతిరావు అనారోగ్యంతో మృతి చెందగా గురువారం బాధిత కుటుంబాన్ని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ రజిత–శేఖర్, నాయకులు చందా సాయి, గంగారావు, రవిగౌడ్, ప్రతాప్ రావు, మహిపాల్ రావు, రాధాకిషన్ రావు పాల్గొన్నారు.

ప్రెస్ క్లబ్ కార్యవర్గ ప్రమాణ స్వీకారం

పట్టణంలోని వర్తక సంఘ భవనంలో రాయికల్ మండల ప్రెస్‌క్లబ్ (జేఏసీ) నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం పట్టణంలో ప్రెస్ క్లబ్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. మున్సిపల్ చైర్మన్ హన్మాం డ్లు, వైస్ చైర్‌పర్సన్ రమాదేవి, ఎంపీపీ సంధ్యారాణి, జడ్పీటీసీ జాదవ్ అశ్విని, సింగిల్ విండో చైర్మన్ మల్లారెడ్డి, తహసీల్దార్ ఖయ్యూం, ఎంపీడీవో సంతోష్ కుమార్, ఎస్ ఐ అజయ్, జిల్లా ప్రెస్ క్లబ్ నాయకులు శ్రీనివాసరావు, కిషన్‌రెడ్డి, ప్రదీప్, ప్రెస్‌క్లబ్ అధ్య క్ష, కార్యదర్శులు రవి, జగదీశ్వర్, కోశాధికారి మచ్చ శేఖర్, జర్నలిస్టులు పాల్గొన్నారు.

యాచకులకు చీరెల పంపిణీ

జగిత్యాల టవర్ సర్కిల్, జనవరి 25 : పట్టణంలోని శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయంలో గురువారం పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయ కార్యదర్శి ఎలుగందుల సత్యనారాయణ యాచకులకు చీరెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ వైస్ చైర్మన్ నాగుల కిషన్ గౌడ్, ఒద్దినేని పురుషోత్తం రావు, అయిల్నేని రాం కిషన్ రావు, కళాశ్రీ అధినేత రాజు ఉన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

కథలాపూర్, జనవరి 25: ఎనీమియా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా భూషణరావుపేట జడ్పీ హైస్కూల్‌లో 8, 9, 10 తరగతులకు చెందిన విద్యార్థులకు గురువారం వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో ఆర్‌బీఎస్‌కే వైద్యాధికారి సురేంద్ర, ఎస్ఎంసీ చైర్మన్ అంగరి ప్రేమ్‌సాగర్, హెచ్ఎం రాజయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'జెండా.. ఎజెండా బీఆర్ఎస్ పార్టీయే'

మారుతీ నగర్, జనవరి 25: తన జెండా గులాబీ.. ఎజెండా బీఆర్ఎస్ పార్టీ సిద్ధాంతాలే అని 23వ వార్డు కౌన్సిలర్, బీఆర్ఎస్ నాయకుడు ఒజ్జెల బుచ్చిరెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ప్రధాన అనుచరుడిగా ఉన్న తనపై కొందరు నాయకులు రాజకీయ లబ్ధిపొందాలనే దురుద్దేశంతోనే పార్టీ మారుతారనే అసత్య ప్రచారాలు చేస్తున్నారన్నారు.

సర్పంచ్‌పై సస్పెన్షన్ ఎత్తివేత

జగిత్యాల రూరల్, జనవరి 25: జాబితాపూర్ సర్పంచ్ అంకం మమతను జనవరి 2న అవినీతి ఆరోపణలతో అధికారులు సస్పెండ్ చేశారు. కాగా అంకం మమత హైకోర్టులో పిటిషన్ వేసింది. దీంతో హైకోర్టు తీర్పు వచ్చే వరకు అంకం మమతనే జాబితాపూర్ సర్పంచ్‌గా కొనసాగించాలని గురువారం కలెక్టర్ యాస్మిన్ బాషా ఉత్తర్వులు జారీ చేశారు.

సమీకృత మార్కెట్ నిర్మాణానికి స్థల పరిశీలన

కథలాపూర్, జనవరి 25: చింతకుంట, కథలాపూర్ గ్రామాల్లో సమీకృత మార్కెట్ నిర్మాణానికి అవసరమైన స్థలాల కోసం తహసీల్దార్ ముంతాజీ బొద్దీన్, ఎంపీడీవో జనార్దన్ గురువారం పరిశీలించారు. మండలకేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమీపంలో ప్రభుత్వ స్థలం అనువుగా ఉందని అధికారులు పేర్కొన్నారు. వారి వెంట ఏపీవో రాజేందర్, ఈసీ లక్ష్మయ్య, ఆర్ఐ నాగేశ్, టీఏ అంబాజి ఉన్నారు.

గ్రామ సభలు

కోరుట్ల రూరల్, జనవరి 25: పైడిమడుగు,అయిలాపూర్, కల్లూరు, యూసుఫ్‌నగర్, సర్పరాజ్‌పూర్‌లో గురువారం గ్రామసభలు నిర్వహించారు. ఎంపీడీవో ఎక్కల్‌దేవి శ్రీనివాస్, ఎంపీవో నీరజ, ఏపీఎం శంకర్, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

అవయవ దానం

కోరుట్ల రూరల్, జనవరి 25 : కోరుట్ల మున్సిపాలిటీలో విలీనమైన ఏకీన్‌పూర్ గ్రామంలో ఇటీవల ప్రమాదవశాత్తు బ్రెయిన్‌డెడ్ అయిన చాడ సంధ్యారాణి కుటుంబ సభ్యులు అవయవ దానం చేశారు. వారి కుటుంబ సభ్యులు జీవన్‌ధాన్ ప్రతినిధులు ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో జీవనగడ్డ హాస్పిటల్ వైద్యులు మహిపాల్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గణతంత్ర వేడుకలకు ముస్తాబైన కలెక్టరేట్

విద్యుత్ దీపాల వెలుగుల్లో కలెక్టరేట్

జగిత్యాల కలెక్టరేట్, జనవరి 25: భారత గణతంత్ర దినోత్సవానికి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. వేడుకలను చారిత్రక ఖిలాకు బదులుగా ఈసారి కలెక్టరేట్‌లోనే నిర్వహిస్తున్నారు. వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లను అధికారులు పరిశీలించారు. వేడుకల్లో భాగంగా పోలీస్ పరేడ్ కోసం పోలీసులు రిహార్సల్స్ చేశారు. కలెక్టరేట్‌ను రంగు రంగుల విద్యుద్దీపాలతో అలంకరించారు. పలు శాఖలు స్టాల్స్‌ను ఏర్పాటు చేశాయి.

పతాకావిష్కరణ చేయనున్న కలెక్టర్

గణతంత్ర వేడుకల్లో భాగంగా కలెక్టరేట్‌లో కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా శుక్రవారం ఉదయం తొమ్మిది గంటలకు జాతీయ పతాకావిష్కరణ చేయనున్నారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించి రిపబ్లిక్ డే సందేశాన్ని అందిస్తారు. సందేశం అనంతరం స్వాతంత్ర సమరయోధులకు సన్మానం, వివిధ రంగాల్లో ఉత్తమ సేవలందించిన వారికి ప్రశంసా పత్రాలు అందించనున్నారు.

పంచాయతీ రాజ్ శాఖ అధికారులతో ఎమ్మెల్యే సమావేశం

క్యాంపు కార్యాలయంలో ఆధికారులతో సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల

కోరుట్ల, జనవరి 25: పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం పంచాయతీ రాజ్, మిషన్ భగీరథ అధికారులతో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని గ్రామాలు, పట్టణాల్లో డ్రైనేజీ, తాగునీటి సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. పెండింగ్ పనులను పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని కోరారు. అధికారులు, ప్రజాప్రతినిదులు సమన్వయంతో పని చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పేర్కొన్నారు. ఇక్కడ అధికారులు రాజేశ్వర్, అభినయ్, ఆదిత్య, తదితరులున్నారు.

నాటక ప్రదర్శనలో రాష్ట్రస్థాయి ప్రథమ బహుమతి

మెట్‌పల్లి రూరల్ జనవరి 25: పెద్దాపూర్ గురుకుల బాలుర విద్యాలయంలోని జూనియర్ కళాశాలకు చెందిన ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ప్రదర్శించిన నాటికకు జిల్లా ప్రథమ బహుమతి లభించింది. గురువారం జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని జగిత్యాల కలెక్టరేట్ సమావేశ మందిరంలో సాంస్కృతోపన్యాసకుడు వెంకట్ రచించి, దర్శకత్వం వహించగా, విద్యార్థులు ప్రణీత్, ఆకాశ్, శివ, రోహిత్, అరుణ్, శశాంక్, హరిచరణ్, ధనుజ్, గౌతమ్‌రాజు, సిద్ధార్థ, రిషి, తరుణ్ నాటికను ప్రదర్శించారు. ప్రథమ బహుమతికి ఎంపికైన వీరికి కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా, అదనపు కలెక్టర్లు లత, దివాకర చేతుల మీదుగా బహుమతి, ప్రశంసాపత్రం ప్రదానం చేశారు. విద్యార్థులను ప్రిన్సిపాల్ విద్యాసాగర్ అభినందించారు.

జాతీయ పతకాలు సాధించిన 'ఆదర్శ' విద్యార్థులు

గొల్లపల్లి, జనవరి 25: రంగోత్సవ్ సెలబ్రేషన్ ముంబయి వారు ఆన్‌లైన్‌లో జాతీయ స్థాయిలో నిర్వహించిన వివిధ పోటీల్లో గొల్లపల్లి ఆదర్శ పాఠశాలకు చెందిన 60 మంది విద్యార్థులు పతకాలు, అవార్డులు, బహుమతులు సాధించారు. ఈ మేరకు విద్యార్థులకు గురువారం జిల్లా పంచాయతీ అధికారి నరేశ్, ఎంపీడీవో నవీన్ కుమార్, కో ఆర్డినేటర్ రాజశేఖర్ బహుమతులు, అవార్డులను అందించారు. పాఠశాలకు నేషనల్ ఐకాన్ అవార్డు అభించింది. అనంతరం పతకాలు, అవార్డులు సాధించిన విద్యార్థులకు పాఠశాల ఇంగ్లిష్ వీజీటీ జీవీ రమణ మార్గదర్శకత్వం వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ నగేశ్, గైడ్ టీచర్ రమణ, అరుణ్, రాజశేఖర్, రమాదేవి, హరిప్రియ, సంధ్యా, రజిత తదితరులు పాల్గొన్నారు.


కోరుట్ల : పట్టణంలో ఓటరు అవగాహన ర్యాలీ ఆర్డీవో, విద్యార్థులు, అధికారులు

అవగాహన ర్యాలీలు..

జగిత్యాల నెట్‌వర్క్, జనవరి 25: జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ ఓటరు దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలుచోట్ల ర్యాలీలు తీసి ఓటు హక్కు నమోదుపై అవగాహన కల్పించారు. కోరుట్లలో నిర్వహించిన ర్యాలీలో కోరుట్ల, మెట్‌పల్లి ఆర్డీవోలు రాజేశ్వర్, మధు హాజరయ్యారు. ఓటు హక్కుపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

సాంస్కృతిక ప్రదర్శనలు

మెట్‌పల్లి, జనవరి 25: పట్టణంలోని సూర్యోదయ ఉన్నత పాఠశాల (ఇంగ్లిష్ మీడియం) ఆధ్వర్యంలో గురువారం వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని సాంస్కృతిక కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శనలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కరస్పాండెంట్ దొంతుల రాజ్‌కుమార్, డైరెక్టర్ చెర్లపల్లి రాజేశ్వర్‌గౌడ్, ప్రిన్సిపాల్ విజయకుమారి, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఉత్తమ అంబాసిడర్‌గా మాధవి

మెట్‌పల్లి, జనవరి 25 : పట్టణంలోని సాహితి మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన మామిడాల మాధవి అనే విద్యార్థిని ఓటరు నమోదుపై చేసిన ప్రచారానికి గానూ ఉత్తమ అంబాసిడర్‌గా ఎంపికైంది. హైదరాబాద్‌లో జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో గురువారం జరిగిన 14వ జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా రాష్ట్ర గవర్నర్ తమిళిసై చేతుల మీదుగా మాధవి ఈ అవార్డును అందుకున్నది. విద్యార్థినిని కళాశాల ప్రిన్సిపాల్ చంద్రప్రకాశ్, డైరెక్టర్లు సంతోష్‌కుమా ర్, హరిప్రసాద్, ఉపన్యాసకులు అభినందించారు.

చండీ హవనం

మారుతీనగర్, జనవరి 25: పట్టణంలోని కోదండరామాలయంలో గురువారం లోక కల్యాణార్థం శ్రీశ్రీశ్రీ జగద్గురు ఆదిశంకరాచార్య అద్వైత శ్రీచక్రపీఠం శ్రీపాద లక్ష్మీనర్సింహశాస్త్రి ఆధ్వర్యంలో చండీ హవనాన్ని వేదపండితుల మంత్రోచ్చారణలతో నిర్వహించారు. ఈ సందర్భంగా 108 మంది దంపతులు పాల్గొని పూజలు చేశారు. ఇక్కడ భక్తులు, తదితరులు ఉన్నారు.

నర్సింహుడికి గిరి ప్రదక్షిణ

వెల్గటూర్, జనవరి 25: కిషన్‌రావు పేటలో గల నాగపల్లి లక్ష్మీనర్సింహస్వామి ఆలయం చుట్టూ గురువారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గిరి ప్రదక్షిణ చేశారు. అనంతరం కుమ్మరి జ్యోతి–రాజు దంపతులు అన్నదానం చేశారు. ముత్తునూర్‌కు చెందిన భజన బృందం భజన చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నైనాల అజయ్, కోశాధికారి కుమ్మరి వెంకటేశ్ పాల్గొన్నారు.

పాఠశాలకు సర్పంచ్ విరాళం

కోరుట్ల రూరల్, జనవరి 25: చిన్న మెట్‌పల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రూ.6 వేల విరాళాన్ని సర్పంచ్ నూత్‌పెల్లి గంగరాజు గురువారం అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్ అలీ వర్ధంతి

కథలాపూర్, జనవరి 25: సిరికొండలో కార్మిక సంఘం నేత మహబూబ్ అలీ వర్ధంతిని కార్మిక సంఘం నాయకులు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీడీ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి సుతారి రాములు, నాయకులు వడ్ల భాగ్యమ్మ, వన్నెల రాధ, చెన్నవేని దశరథం, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఐకాన్ రాజేశ్వరికి సన్మానం

వెల్గటూర్, జనవరి 25: వెల్గటూర్ మండల ఆర్ఐగా విధులు నిర్వహిస్తున్న దొంత రాజేశ్వరి ఆర్చరీ పోటీల్లో అంతర్జాతీయ స్థాయిలో భారత్ తరపున ఆడి కాంస్య పతకం సాధించింది. తనను అసెంబ్లీ ఎన్నికల సమయంలో జిల్లా ఓటరు ఐకాన్‌గా గుర్తించారు. కాగా 14వ జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో కలెక్టర్ యాస్మిన్ బాషా ఆధ్వర్యంలో రాజేశ్వరిని గురువారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ బీఎస్ లత, దినకరణ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ లక్ష్మీనారాయణ, తదితరులు ఉన్నారు.

స్వగ్రామానికి వలస జీవి మృతదేహం

ధర్మపురి రూరల్, జనవరి 25: దమ్మన్నపేట గ్రామానికి చెందిన పులిశెట్టి రాజన్న(55) అనే వలస జీవి 22 రోజుల క్రితం సౌదీ అరేబియాలో అనారోగ్యంతో మృతి చెందగా.. గురువారం మృతదేహం స్వగ్రామానికి చేరింది. రాజన్న 13 ఏళ్లుగా సౌదీలోని ఓ కంపెనీలో లేబర్ గా చేరి జీవనోపాధి పొందుతున్నాడు. అయితే అక్కడ పని చేస్తున్న ప్రదేశంలోనే రెండు నెలల క్రితం పక్షవాతం బారినపడి తీవ్ర అనారోగ్యానికి గురయ్యాడు. ఈ క్రమంలో చికిత్స చేయించుకునే స్థోమతలేక అనారోగ్యంతో బాధపడుతూ ఈ నెల 6న తన గదిలోనే మృతి చెందినట్లు అక్కడి సహచరుల ద్వారా ఇక్కడి బంధువులకు సమాచారం అందింది. అక్కడి సహచరులు, గ్రామానికి చెందిన పలువురు దాతల సహకారంతో మృతదేహం స్వగ్రామానికి చేరింది. శవపేటికపై భార్య లక్ష్మి, ఇద్దరు బిడ్డలు, కొడుకు పడి రోదించిన తీరు గ్రామస్తులను కంటతడి పెట్టించింది. స్వగ్రామంలోనే అంత్యక్రియలు నిర్వహించగా గ్రామస్తులు కన్నీటి వీడ్కోలు పలికారు.